వికారాబాద్, నవంబర్ 2 : అనంత పద్మనాభ స్వామి దేవాలయం అనంతగిరి ఉత్సవాలకు రావాల్సిందిగా స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను శనివారం ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్ ఆహ్వానించారు. ఈ నెల 11 నుంచి 25 వరకు కార్తిక మాసం ఉత్సవాలు జరుగుతాయన్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు రావాలని కోరారు.

ఎన్నికల విధానాలపై విద్యార్థులకు అవగాహన



కులకచర్ల, నవంబర్ 2: ఎన్నికల విధివిధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎంఈవో అబీబ్‌అహ్మద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి స్కూల్‌లో ఏర్పాటు చేసిన మాక్‌పోలింగ్‌ను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మాక్‌పోలింగ్‌పై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెలీఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడికి సన్మానం

కులకచర్ల, నవంబర్ 2 : కులకచర్ల మండలం ఘనాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు ఘనాపూర్ వెంకటయ్యగౌడ్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా కులకచర్ల బీజేపీ కార్యాలయంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు, బీజేపీ నాయకులు కాటన్‌పల్లి అంజిలయ్య, కులకచర్ల మాజీ సర్పంచ్ జానకీరాం చౌహాన్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్, సంగెం లక్ష్మయ్య, రాజేశ్వర్, సంతోశ్‌గౌడ్, సాయన్న, యాదయ్య, శివకల్యాన్, శివకుమార్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

కులకచర్ల, నవంబర్ 2 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పిల్లి నారాయణ, యూత్ అధ్యక్షుడు మావురుగాల ప్రభు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్‌రెడ్డి, గ్రామ పెద్దలు మహిపాల్‌రెడ్డి, ఊరడి ఎల్లప్ప, కూర చెన్నప్ప, జనుపల శ్రీనివాస్‌రెడ్డి, చెంచు అంజిలయ్య, చెంచు రాములు, మహేందర్, రవికుమార్, ఇమ్రాన్, బిచ్చయ్య, నర్సింహారెడ్డి, నూరోద్దీన్, కావలి రాములు, చంద్రయ్య, ఆశం, రాములు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కులకచర్ల, నవంబర్ 2 : కులకచర్ల మండల కేంద్రంలో పీఏసీఎస్, డీసీఎమ్మెస్ కొనుగోలు కేంద్రాలను పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు తెలిపారు. ఉదయం 8 గంటలకు మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభిస్తారని మండలంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ బీ అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, రైతులు హాజరుకావాలని కోరారు

ఇంటింటి సర్వేకు సర్వం సిద్ధం

తాండూరు, నవంబర్ 2: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, చేపడుతున్న ఇంటింటి సర్వేకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తెలిపారు. ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వే ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా తాండూరు మున్సిపల్ కార్యాలయాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. సర్వేలో పాల్గొననున్న ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల నియామకాలపై వివరాలను కమిషనర్ విక్రమసింహారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, నాలుగు దశల్లో ఈ సర్వేను పూర్తి చేయనున్నట్లు ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం మన బాధ్యత

ఓటు హక్కును వినియోగించుకొని సమాజంలో మార్పుకు యువత ముందుకు రావాలని, అది మన కనీస బాధ్యతగా గుర్తించాలని సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అన్నారు. తాండూరు పట్టణంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 అవగాహనలో భాగంగా

తాండూరు మున్సిపల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.

'హోంగార్డ్స్' పోలీస్ కుటుంబ సభ్యులే..

■ ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలి ■ వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణరెడ్డి, సమావేశానికి హాజరైన హోంగార్డులు

వికారాబాద్, నవంబర్ 2 : హోంగార్డు అధికారులు కూడా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కుటుంబ సభ్యులే అని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా హోంగార్డ్స్ అధికారులతో దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్పీ ముందుగా హోంగార్డ్స్ అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హోంగార్డ్స్ అధికారులు కూడా పోలీస్ కుటుంబంలో భాగమేనని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. తాము పనిచేసే చోట్లలో అంకిత భావంతో పని చేయాలనీ, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే ప్రతి అధికారి పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు కలసికట్టుగా, సమన్వయం తో కలసి పని చేసినప్పుడే మంచి పేరు వస్తుందని తెలిపారు. ఎవరూ కూడ జిల్లా పోలీస్ శాఖకు చెడ్డ పేరు వచ్చే విధంగా ప్రవర్తించ వద్దన్నారు. హోంగార్డ్స్ అధికారులు తెలిపిన సమస్యలు తన పరిధిలో ఉన్న వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. మిగతావి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానన్నారు.కార్యక్రమంలో ఆర్ఐ డేవిడ్, జిల్లా హోంగార్డ్స్ ప్రసి డెంట్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్ పాషా, జిల్లాలోని హోంగార్డ్స్ అధికారులు పాల్గొన్నారు.

పత్తి తీసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

పత్తిని పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి తులసీరామ్

పూడూరు, నవంబర్ 2: రైతులు పత్తి సాగు చేసే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారో పత్తి తీసే సమయంలోనూ అప్రమత్తంగా ఉండాలని ఏవో తులసీరామ్ పేర్కొన్నారు. శనివారం పూడూరు మండలం చీలాపూర్ గ్రామ రైతు రామకృష్ణారెడ్డి పత్తి పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తీవ్ర మంచు కురుస్తున్నదని ఈ సమయంలో పత్తి తీయడం సరికాదన్నారు. అధిక వేడి ఉన్న సమయంలో పత్తి తీస్తే వెంటనే నీడలో వేయాలని సూచించారు. రైతులు తమ పొలంలో పత్తి విప్పిన ఐదు లేదా 6వ రోజు నుంచి పత్తి తీయాలని సూచించారు. ఇలా తీయని పక్షంలో తేమ ఎక్కువై సూటిమోల్డ్ (మసి తెగులు) వస్తుందని వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన (సీసీఐ) మద్దతు ధర రావాలంటే తేమ 8 నుంచి 12శాతం మధ్య ఉండాలని తెలిపారు. వ్యవసాయాధికారుల సూచనలు రైతులు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈవో సాయిరామ్, రైతు పెంటయ్య తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్లిన ఎంఈవోకు సన్మానం

నవాబుపేట, నవంబర్ 2: బదిలీపై వెళ్లిన ఎంఈవో గోపాల్‌ను మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శనివారం మండలంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో మండలంలోని ఉపాధ్యాయులను ఉద్దేశించి గోపాల్ మాట్లాడుతూ తాను మండల విద్యాధికారిగా పనిచేసినన్ని రోజులు తోటి ఉపాధ్యాయులు అన్ని విషయాల్లో సహకరించి తనపై చూపిన ఆప్యాయతను తాను మరిచి పోలేనని గుర్తుజేసుకున్నారు. నూతనంగా మండల విద్యాధికారిగా వచ్చిన అబ్దుల్ రహెమాన్‌ను తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

నేడు పరిగిలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

పరిగి, నవంబర్ 2 : పరిగి పట్టణంలోని పరిగి డివిజన్ సబ్‌డివిజన్ కార్యాలయం ముందు ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పరిగి విద్యుత్ శాఖ ఏడీఈ కేవి నాయకులు తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వినియోగదారులు, రైతులు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలి

ఎస్వో దేవితో పాఠశాల పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్న తహసీల్దార్ మురళీధర్

కులకచర్ల, నవంబర్ 2: 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కులకచర్ల తహసీల్దార్ మురళీధర్ అన్నారు. శనివారం కులకచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళిక రూపొందించి దాని ప్రకారం విద్యను అందించాలని సూచించారు. నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకొని వారికి చదువులో ఉత్తమంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఎస్వో దేవి, చౌడాపూర్, కులకచర్ల కస్తూరిబ్బాగాంధీ పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓటు ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్ ప్రసాద్

పెద్దేముల్, నవంబర్ 2: జనవరి1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు నూతనంగా ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని పెద్దేముల్ మండల తహసీల్దార్ బి.వెంకటేశ్‌ప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025లో భాగంగా విద్యార్థులకు ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా గ్రామాల్లో ఉండే బీఎల్‌వోలను సంప్రదించి నూతనంగా ఓటరుగా పేర్లను నమోదు చేసుకోవడానికి ఫారం-6ను,ఓటరు జాబితాలో అభ్యంతరాలకు ఫారం-7, జాబితాలో సవరణ కొరకు(ఇంటి చిరునామా మార్పు/సవరణలు/కొత్త ఎపిక్/ దివ్యాంగులుగా గుర్తించుట) ఫారం-8 ను నింపి స్థానికంగా ఉన్న బీఎల్‌వోకు అందించాలన్నారు. ఈ నెల 9,10వ తేదీల్లో అన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ బూత్‌లలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 ను రెండు రోజులుపాటు ప్రత్యేక క్యాంపేయిన్ నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మక్బూల్,రమేశ్ విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది రమేశ్, హరీష్ తదితరులు ఉన్నారు.

దోమ, నవంబర్ 2 : దోమ గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం సాధన మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ రాజిరెడ్డి ప్రారంభించారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటుగా అవసరమైన వారికి మందులను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ పరిగి వెంకటయ్య, డాక్టర్ అన్వర్, వైద్య సహాయకుడు రామస్వామి, యువనాయకుడు మాలి శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని ఎంఈవోకు వినతి

మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేస్తున్న అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్

దౌల్తాబాద్, నవంబర్ 2: ఆగష్టు నెల నుంచి అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ ప్రభుత్వ పాఠశాలల్లో నిరంతరంగా విధులు నిర్వహిస్తున్నా.. నేటికీ జీతాలు ఇవ్వడం లేదని, శనివారం మండల విద్యాధికారికి మండల ఇన్‌స్ట్రక్టర్స్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయానికి వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన

నవాబుపేట, నవంబర్ 2: మండల పరిధిలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్, వట్టిమినా పల్లిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ డిమాండ్ చేసింది. శనివారం మోడల్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎస్ఎఫ్ఐ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం, నాణ్యమైన భోజనం, ఆట వస్తువులు ఉండాలన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తాము డీఈవో, ఎంఈవో దృష్టికి తీసుకెళ్తామని వీటిని పరిష్కరింకుంటే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో బద్రినాథ్, తేజ, నాని, సాయి, జశ్వంత్ తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

లేమూర్ గ్రామం భూమి, కందుకూరు మండలం, రంగారెడ్డి జిల్లా

యావన్మందికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీ **అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి తండ్రి అలుగుబెల్లి చంద్రారెడ్డి** గారు దిగువ షెడ్యూల్ నందు తెలిపిన ఆస్తిని, దీని యజమాని అయిన శ్రీ భిక్షపయ్య భాషమోని, అలియాస్ బాషమోని భిక్షపతి తండ్రి జంగయ్య వారి నుండి కొనుగోలు చేసి, ఒక చెల్లుబాటు అయ్యే విక్రయ ప్రతిఫలమును చెల్లించి, తమ పేరిట రిజిష్టర్డు సేల్‌డీడ్‌ను పొందడమైనది. ఎవరేని వ్యక్తి (వ్యక్తులకు) / సంస్థలకు సదరు ఆస్తిపై ఏదేని అభ్యంతరము/ క్లెయిమ్/ హక్కు/ లీన్/ తనఖా/ టైటిల్ కలిగి ఉన్నట్లయితే ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 (పదిహేను) రోజులలోపు వారి క్లెయిమ్‌కు మద్దతుగా ఉన్న సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించగలరు. లేనిపక్షంలో సదరు ఆస్తిపై ఏ రీతిలోనూ ఎలాంటి క్లెయిమ్‌లు లేవని నా క్లయింటు భావించబడును. అటు తరువాత ఏవిధంగానూ ఎలాంటి క్లెయిమ్‌లు పరిగణించబడవు.

ఆస్తి షెడ్యూల్:

తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, లేమూర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 101/Eలో ఎక. 0-21 గుంటల విస్తీర్ణపు భూమి యావత్తు మరియు సరిహద్దులు: **ఉత్తరం:** సర్వే నెం. 100లో నీరటి సుగుణమ్మ భూమి, **దక్షిణం:** 30'-0" వెడల్పు రోడ్, **తూర్పు:** సర్వే నెం. 101లో భాషమోని నర్సమ్మ భూమి, **పడమర:** సర్వే నెం. 100లో నీరటి గణేష్ భూమి.

సం/- **ఎ. మనోహర్‌రెడ్డి,** అడ్వకేట్
(Enrl. No. AP/375/2001)
ఫ్లాట్ నెం. A102, ఆస్త ఇంపీరియల్ హైట్స్, హుడాకాలనీ, నల్లగండ్ల, హైదరాబాద్-500019
మొబైల్: +91 9393366440

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668 : 80966 77962

వైన్స్‌షాపులో చోరీ..కేసు నమోదు

పెద్దేముల్, నవంబర్ 2 : మండల కేంద్రంలోని కనకదుర్గా వైన్స్ షాపులో చోరీ జరిగింది. ఎస్ఐ గిరెన్న కథనం ప్రకారం.... పెద్దేముల్ నుంచి తాండూరు ప్రధాన రోడ్డు మార్గం పెద్దేముల్ గ్రామశివారులో ఓ బిల్డింగ్‌లో కనక దుర్గా వైన్స్ షాప్ కొనసాగుతున్నది. అందులో తాండూరు పట్టణానికి చెందిన కలాల్‌రాజు కౌంటర్‌ను మెయింటెన్ చేస్తూ వైన్స్ షాపులో పనిచేస్తున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే ఈ నెల ఒకటో తేదీ రాత్రి 10 గంటలకు వైన్ షాప్‌ను బంద్ చేసి ఇంటికి వెళ్లిపోయాడు. మరుసటి రోజు శనివారం యధావిధిగా ఉదయం 10.30 గంటలకు షాపు తెరిచి లోపలికి వెళ్లి చూడగా వెంటిలేటర్ కిటికీ ఉన్న రాడ్లు పూర్తిగా కట్ చేసి ఉండడాన్ని గమనించాడు. కౌంటర్‌లో రూ.ఐదువేల నగదు, బ్లెండర్ స్ప్రైడ్ బాటిళ్లు మాయమయ్యాయి. అర్ధరాత్రి 2.20 కి ఓ దొంగ లోపలికి ప్రవేశించి 2.50 కి బయటకు వెళ్లినట్లు సీసీ కెమెరాలో గుర్తించినట్లు కలాల్ రాజు తెలిపారు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరెన్న తెలిపారు.

పేకాటరాయుల అరెస్ట్ : కేసు నమోదు

పూడూరు, నవంబర్ 2: పూడూరు మండల పరిధిలోని బాకాపూర్ గ్రామ శివారులోని (ఓ వ్యవసాయ క్షేత్రం వద్ద) ఫాంహౌజ్‌లో పేకాట ఆడుతున్న స్థావరాలపై దాడులు జరిగినట్లు చన్గోముల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి మన్నెగూడ, భాకాపూర్ శివారు ప్రాంతంలోని యూసుఫ్ ఫాంహౌజ్‌లో పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం తెలిసింది. దీంతో ఎస్సై, సిబ్బంది వెళ్లి దాడులు చేయగా ఆరుగురిని పట్టుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి రూ.10,500ల నగదు,3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా పేకాట ఆడుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు

ఖోఖో పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపిక

యాలాల, నవంబర్ 2: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అండర్ 17 విభాగంలో హైదాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన ఖోఖో పోటీలలో మండల పరిధిలోని గౌతమీ మాడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులు అనిల్ రాథోడ్, చందూ యాదవ్ ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల రెండవ వారంలో జరిగే ఖోఖో పోటీలలో రంగారెడ్డి జిల్లా తరపున ఆడనున్నారని స్కూల్ కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించి భవిష్యత్తులో చదువుతో పాటు క్రీడలలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు